# తెలుగు వెలుగులు విరజిమ్మిన వాసవి విద్యాలయం

హిమాయత్ నగర్ లోని ఉన్న వాసవి పబ్లిక్ స్కూల్ లో తెలుగు భాషా దినోత్సవాలు వైభవంగా నిర్వహించబడ్డాయి. కాళోజీ గారి జయంతిని పురస్కరించుకుని ఈ సందర్భంగా వారి జీవిత విశేషాలను, కవితలను, పోరాట పటిమను విద్యార్థులకు వివరించటం జరిగింది. పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సుభాషిణి గోవిందన గారు, వాసవి అకాడమీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీమతి పల్లవి గారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు భాషా ఉపాధ్యాయినుల శిక్షణలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచి, అన్ని కార్యక్రమాలను రక్తి కట్టించారు. ప్రార్థనతో మొదలుపెట్టి పాటలు, నృత్యాలు, నాటికలు, క్విజ్, పద్యాలు మొదలైన తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని ప్రతిబింబించేలా కార్యక్రమాలను ఆద్యంతం అలరించారు. అద్భుతంగా తెలుగుదనాన్ని ఇనుమడింప చేశారు. మధురమైన మన మాతృభాషను మదిలో మెదిలేలా చేశారు. చిన్నారులే వ్యాఖ్యాతలుగా వ్యవహరించి వన్నె తెచ్చారు. రమ్యమైన భాషను రసవత్తరంగా నిలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ గారు మాట్లాడుతూ అన్ని కార్యక్రమాలు తెలుగు భాష యొక్క గొప్పదనాన్ని తెలిపేలా, సందేశాత్మకంగా ఉన్నాయని, విద్యార్థుల మరియు ఉపాధ్యాయుల యొక్క కృషిని మెచ్చుకున్నారు. ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ గారిని ఘనంగా సత్కరించారు. వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.